ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 05-10.2025 సమయం : 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో మత్తు పదార్థాలు అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు.

2. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో హెల్ప్ లైన్లు ఏర్పాటు చేస్తున్నారు. ఎన్నికల సమాచారం, ఫిర్యాదుల కోసం ప్రజలు కాల్ చేయొచ్చని జిల్లా కలెక్టర్లు సూచించారు.

3. భారతీయ జరిగిన భారతీయ జనతా పార్టీ పదాధికారుల సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాలపై చర్చించారు.

4. ఈరోజు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది. ఈమేరకు ఏడు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ , 17 జిల్లాలకు యెల్లో అలర్ట్ జారీ చేసింది.

**పొన్నం**

రాష్ట్రంలోని యువత మత్తుకు లోను కాకుండా ప్రభుత్వ ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చిందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ ఉదయం హైదరాబాద్ లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో నిర్వహించిన 3కే రన్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. డ్రగ్స్ , గంజాయిలను అరికట్టేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. యువత డ్రగ్స్ మత్తుకు లోను కావద్దని సూచించారు.

పీఎన్

కాకా జయంతి

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకట్ స్వామి 96 వ జయంతి వేడుకలు రవీంద్ర భారతిలో జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు , వివేక్ వెంకట్ స్వామి , రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ , పార్లమెంట్ సభ్యులు వంశీ కృష్ణ , ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాజకీయాల్లో కొన్ని పేర్లు చిరస్మరణీయంగా ఉండే వ్యక్తుల్లో కాకా ఒకరు అని కొనియాడారు. స్వయంగా కార్మిక నాయకుడి నుండి రాష్ట్ర మంత్రి గా కేంద్ర మంత్రి గా CWC సభ్యులుగా పదవులకు వన్నె తెచ్చిన నేతగా చెప్పారు.

PN

భద్రాద్రి తుమ్మల

ప్రతి జిల్లాలో పామాయిల్ సాగు చేసేందుకు మౌలిక సదుపాయాలు కల్పించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చెప్పారు. రాష్ట్రంలో ఇంకా 15 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగుకు అనుకూలంగా ఉందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లింగాలపల్లిలో నిన్న జరిగిన ఆయిల్ పామ్ రైతుల ఆత్మీయ సదస్సులో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘువ రెడ్డి , అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు పాల్గొన్నారు.

బైట్ - తుమ్మల

పీటీసీ – భద్రాద్రి

బిజెపి పదాధికారుల సమావేశం

హైదరాబాద్ లోని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యాలయంలో పదాధికారుల సమావేశం జరిగింది. పార్టీ అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై చర్చించారు.

ఇందులో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డి.కే. అరుణ , శాసనసభాపక్ష నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి , శాసనమండలి పక్ష నాయకులు ఏ.వి.ఎన్. రెడ్డి, కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల సహ్ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి , పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర పదాధికారులు పాల్గొన్నారు.

పీఎన్

సిరిసిల్ల వ్యవసాయ అధికారి

వరుస వర్షాలు, వాతావరణంలో మార్పుల కారణంగా ప్రస్తుతం పంట చేతికందే సమయంలో తెగులు బారిన పడుతుందని, రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు చెప్పారు. ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ... రైతులు ఏవైనా తెగులు గుర్తిస్తే.. సమీప ఏఈవోలను సంప్రదించాలని సూచించారు.

**సౌండ్ బైట్ - దుర్గ రాజ్ మండల వ్యవసాయ అధికారి**

పీటీసీ సిరిసిల్ల

**యాదాద్రి డీజీపీ**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ శివధర్ రెడ్డి ఈ రోజు దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలోకి చేరుకున్న ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ ముఖ మండపంలో వేద పండితులు, అర్చకులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంతరావు డీజీపీకి స్వామి వారి ప్రసాదం అందజేశారు. ఆలయ అధికారులు స్వామి వారి చిత్రపటం బహూకరించారు. ఈ సందర్భంగా డీజీపీ ఆలయ అభివృద్ధి కార్యక్రమాల గురించి అధికారులతో చర్చించారు. మరోవైపు.. వరుస సెలవుల నేపథ్యంలో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ పెరిగింది.

పీటీసీ, యాదాద్రి

**వనపర్తి ఉపాధి**

ప్రధానమంత్రి ముద్ర యోజన పథకం తనకు ఉపయోగకరంగా ఉందని వనపర్తి జిల్లాకు చెందిన యువ పారిశ్రామిక వేత్త మహేష్ చెప్పారు. ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ...

సౌండ్ బైట్: మహేష్,యువ పారిశ్రామికవేత్త ,వనపర్తి జిల్లా

పీటీసీ వనపర్తి

**నల్గొండ**

నల్గొండ జిల్లా జువ్విగూడెం గ్రామంలో పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమావేశం విషాదంగా ముగిసింది. శ్రీ విద్యా పీఠ్ పాఠశాల పూర్వ విద్యార్థులు ఓ ఫామ్ హౌజ్ లో గెట్ టు గెదర్ నిర్వహించారు. అనంతరం స్విమ్మింగ్ పూల్ లో ఈత కొడుతూ ఇద్దరు యువకులు నీటిలో మునిగి మరణించారు. వారిని రిషిక్, పోలోజు హర్షవర్ధన్ గా గుర్తించారు.

బైట్: నాగరాజు (నార్కట్ పల్లి సీఐ)

పీటీసీ నల్గొండ

వర్షాలు

హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల ఈ ఉదయం భారీ నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిశాయి. నగరంలోని అమీర్‌పేట్ , పంజాగుట్ట, ఖైరతాబాద్, జూబ్లీహిల్‌స్ కోఠి, నాంపల్లి, లోయర్ ట్యాంక్‌బండ్ , ముషీరాబాద్, సికింద్రాబాద్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రహదారులపై నీరు నిలవడంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. ములుగు జిల్లా ఏటూరు నాగారంలో అత్యధికంగా 11 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైంది. ఖమ్మం జిల్లా

లింగాలలో 10సెంటీ మీటర్లు ,  సంగారెడ్డి జిల్లా మొగడంపల్లిలో  9.8 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

డెస్క్

వెదర్

జనగామ, కామారెడ్డి, మెదక్, మేడ్చల్ మల్కాజ్ గిరి, సంగారెడ్డి, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అలాగే   , హైదరాబాద్,  కరీంనగర్, నల్గొండ,  ఖమ్మం,  రంగారెడ్డి,  వరంగల్ సహా  17 జిల్లాల్లో ఉరుములతో కూడిన వర్షాలు కురవొచ్చని పేర్కొంటూ ఈ జిల్లాలకు యెల్లో అలర్ట్ జారీ చేసింది.

పీఎన్

మంచిర్యాల ఎన్నికలు

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మంచిర్యాల కలెక్టరేట్ లో హెల్ప్ లైన్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి  ,  కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. నామినేషన్లు    , పోలింగ్ కేంద్రాల వివరాలతో పాటు.. ఫిర్యాదులు చేసేందుకు   08736-  250501 నెంబర్ లో సంప్రదించాలని కోరారు.  24 గంటలు ఈ సహాయక కేంద్రం పనిచేస్తుందన్నారు. ఎన్నికల కారణంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలియజేశారు.

పీటీసీ, మంచిర్యాల

హన్మకొండ సహాయ కేంద్రం

అటు హన్మకొండ జిల్లా కలెక్టరేట్ లో ఎన్నికల సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ స్నేహ శబరీష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన అంశాలకు 79819 75495 నెంబరులో సంప్రదించాలని కోరారు. సమాచారం తెలుసుకోవడానికి , ఫిర్యాదులు చేయడానికి ఈ నెంబర్ కు కాల్ చేయాలన్నారు. అలాగే , జిల్లాలో ప్రజావాణి కార్యక్రమం ఎన్నికల దాకా నిలిపివేసినట్లు చెప్పారు.

పీటీసీ, హన్మకొండ

సంగారెడ్డి హెల్ప్ లైన్

స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా , సంగారెడ్డి జిల్లా జడ్పీ కార్యాలయంలో ప్రత్యేక సహాయక కేంద్రం ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. ఎన్నికల సమాచారం, ఫిర్యాదుల కోసం 81253 52721 నెంబర్ లో సంప్రదించాలని కోరారు.

పీటీసీ సంగారెడ్డి

సిరిసిల్ల ప్రజావాణి

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రద్దు చేసినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఎం. హరిత ఒక ప్రకటనలో తెలిపారు.

పీటీసీ సిరిసిల్ల

నల్గొండ ప్రజావాణి

ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ లు వేర్వేరు ప్రకటన లలో తెలిపారు.

పీటీసీ నల్గొండ

జనగామ ప్రజావాణి

జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందు వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్టు జనగామ జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.

పీటీసీ జనగామ

వరంగల్ డిజిటల్ సర్వే

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో హన్మకొండ, వరంగల్ జిల్లాలలో ఏకకాలంలో డిజిటల్ సర్వే, పంటల సాగు నమోదు ప్రక్రియ కొనసాగుతోంది. గతనెల ఒకటవ తేదీన ప్రారంభమైన ఈ రెండు కార్యక్రమాలు ఈనెల 25 లోపు పూర్తి చేయాల్సి ఉంది. చివరి జాబితాను 28న ప్రభుత్వానికి నివేదించాల్సి ఉంది. వరంగల్ జిల్లా పరిధిలో 2లక్షల 60 వేల ఎకరాల పంట సాగు కాగా.. ఒక లక్షా 20వేల ఎకరాల పంట సాగుకు సంబంధించిన వివరాలు నమోదు చేశారు. హన్మకొండ పరిధిలో 2లక్షల 45వేల ఎకరాల పంట సాగు కాగా 1లక్షా 71వేల ఎకరాల పంట సాగుకు సంబంధించిన వివరాలు నమోదు చేశారు.

పీటీసీ వరంగల్

హన్మకొండ తెప్పోత్సవం

హన్మకొండలోని చారిత్రక పద్మాక్షి దేవాలయం కోనేరులో నిన్న రాత్రి అమ్మవారి తెప్పోత్సవాన్ని కనుల పండుగగా నిర్వహించారు. తొలుత కుంభ ఆవాహన , గణపతి పూజ, వరుణ పూజలతో కార్యక్రమాన్ని ప్రారంభించి కోనేరులో నవ పరిక్రమము , ప్రదక్షణలు జరిపించారు. దీంతో, నవరాత్రి వేడుకలు ముగిశాయి.

పిటిసి, హన్మకొండ

పెద్దపల్లి వెంకటస్వామి

మహనీయుల స్ఫూర్తిని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలని , మారు మూల ప్రాంతంలో జన్మించినప్పటికీ జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగిన మహనీయులు జి.వెంకట స్వామి (కాక) అని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ఈ ఉదయం కలెక్టరేట్ లో నిర్వహించిన జి.వెంకట స్వామి జయంతి వేడుకలలో కలెక్టర్ మాట్లాడుతూ... కేంద్ర మంత్రిగా , వివిధ పదవులు చేపట్టి , ప్రజలకు సేవ చేశారని , అటువంటి మహనీయులు మన ప్రాంతంలో జన్మించడం గర్వ కారణమని అన్నారు.

పీటీసీ పెద్దపల్లి